సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 7 జనవరి 2024 : పేజీలు 11

# సమస్యలన్నీ తప్పకుండా తీరుస్తాం

## జర్నలిస్టు సంఘాలకు స్పష్టమైన హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అనేక ఆర్థిక మూలాలలతో ముడిపడి ఉన్న సమస్యలు ఎన్నో ఉన్నాయని, అందులో జర్నలిస్టుల సమస్యలు కూడా ప్రభుత్వం దృాఎష్టిలో ఉన్నా యని, అవన్నీ తప్పకుండా ఒక ప్రణాళికా బద్ధంగా తప్పకుండా తీరుస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘాల సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# ప్రజాపాలన అందరికీ అభయహస్తం




## బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజాపాలన అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అభయ హస్తమని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల నేస్తమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. మిగతా 2లో

# మూసీ బ్యూటిఫికేషన్‌కు ముందడుగు

## సబర్మతి, యమున రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను అధ్యయనం చేసిన ఆమ్రపాలి నమామిగంగ ప్రాజెక్ట్ డిజి అశోక్ కుమార్‌తో భేటీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : మూసినది బ్యూటిఫికేషన్ కు ముందడుగు పడుతుంది. ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు ఇటీవల మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ర్రా) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) ఆమ్రపాలి ఆధ్వర్యంలో అధికారుల బృాఎందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును, యమునా రివర్‌ను మిగతా 2లో





# అర్హులందరికీ న్యాయం చేయాలి- లాస్యనందిత

- 150వ డివిజన్‌లో ఎమ్మెల్యే లాస్యనందిత పర్యటన
- ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
- అర్హులందరికీ పథకాలు అందజేయాలని విజ్ఞప్తి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; రాష్ట్రప్రభుత్వం అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అమలయ్యేలా చూడాలని ఎమ్మెల్యే లాస్యనందిత విజ్ఞప్తి చేశారు. పథకాల విషయంలో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 150వ డివిజన్ లోని పర్కి బస్తీ, డొక్కాలమ్మటెంపుల్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే లాస్యనందిత పర్యటించారు. ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించారు. ఆరుగ్యారెంటీల దరఖాస్తులకు ఆఖరిరోజు కావడంతో అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. దరఖాస్తుదారులందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అప్లయ్ చేయడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి, ఆరుగ్యారెంటీల గురించి ఎమ్మెల్యే లాస్యనందిత వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ ఏ ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడించారు. మహాలక్ష్మి పథకంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృఎత్తి చేసి అర్హులైన మహిళల ందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే లాస్యనందితతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, పార్టీ నాయకులు దాసరి కర్ణకుమార్, అజయ్, సాయిప్రసాద్, గజ్జెల గోపాల్, మహిళా నేతలు భవాని, అనిత తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృఎజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృఎతి పండుగ అని తెలిపారు. సాంస్కృఎతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు. ముగ్గుల పోటీల్లో గెలుగుపొందిన వారికి ప్రథమ, ద్వితియ, తృఎతీయ బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న అందరికీ కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి వీర మహిళలు ముంతాజ్ , ఎర్ర సత్యా , వుష్పలత , సరోజినీ దేవి , జనసేన నాయకులు మండలి దయాకర్ , కొల్లా శంకర్ , కిషోర్ నాగరాజు , అంజి,సత్యసాయి, సుబ్బు , షణ్ముఖ , శ్రీనివాస్ గోవిందా , కమలాకర్ , వెంకట్ , శివ మోటే పల్లి శివ తదితరులు పాల్గొన్నారు .



# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జిహెచ్ఎంసికి జాతీయ అవార్డు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జిహెచ్ఎంసి ప్రతి యేటా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకుంటుంది. సర్వే సర్వేక్షం అవార్డులను జి హెచ్ ఏం సి వివిధ విభాగాలలో ప్రతి ఏటా అవార్డు ను పొందుతున్నది స్వచ్ఛ సర్వేక్షణ్-2023 లోజాతీయ అవార్డుకు ఎంపిక అయ్యింది అందుకోసం గత నెల డిసెంబర్ 23 వ తేదీ నుండి పది రోజుల పాటు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయం న్ని సేకరించారు. 2024 జనవరి 11వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర గృఎహ పట్టణాభివృఎద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ స్థాయి అవార్డు ను ప్రకటించనున్న నేపథ్యంలో జి హెచ్ ఏం సి కి ఇన్విటేషన్ ను పంపించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 అవార్డు లో భాగంగా ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న సిటీలను (నేషనల్ ర్యాంకింగ్), ఒక లక్ష కంటే తక్కువ ఉన్న జనాభా సిటీ (స్టేట్ అండ్ జోనల్ ర్యాంకింగ్) లో ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేస్తారు జిహెచ్ఎంసి వాటర్ ప్లస డ్రైయిన్స్ నుండి వేస్ట్ వాటర్ పర్యావరణానికి హాని కలిగించకుండా ఎస్.టి.పి ల ద్వారా శుద్ధి చేసి బయటకు పంపించడం జరుగుతుంది. ఇందుకు గాను గత రెండు సంవత్సరాల నుండి వాటర్ ప్లస్ సిటీ గా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ సర్టిఫై చేసి త్రీ స్టార్ హోదా ను కల్పిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 లో గార్బేజ్ ఫ్రీ సిటీ లో ఇదివరకు త్రీ స్టార్ సిటీ ర్యాంకింగ్ జాబితాలో ఉండగా తాజాగా 5 స్టార్



రేటింగ్ పొందనున్నది. జిహెచ్ఎంసి స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుండి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాంకింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 లో గ్రేటర్ హైదరాబాద్ కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కింది. ఇదే సంవత్సరంలో ఓ.డి.ఎఫ్++ పొందింది. 2019 సంవత్సరంలో జిహెచ్ఎంసి స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు ను పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో బెస్ట్ మెగా సిటీ, ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు పొందింది. 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగా సిటీ అవార్డు ను పొందడం ద్వారా త్రీ స్టార్ హోదాను పొందింది. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్ ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందింది. 2022 సంవత్సరంలో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదా ను పొందింది. తిరిగి ఈ సంవత్సరం కూడా రీ-సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది...జాతీయ స్థాయిలో జి హెచ్ ఏం సి కి అవార్డు రావడం మరింత బాధ్యత పెరిగిందని జాతీయ స్థాయిలో గ్రేటర్ కు అవార్డు దక్కడం లో విశేష కృఎషినచేసిన ప్రతి ఒక్కరికీ ఈ సంద్భంగా మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి కమిషనర్ రోనాల్డ్ రో స్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాపాలన అందరికీ అభయహస్తం



**మొదటి పేజి తరువాయి :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇందిరానగర్ , బాలాజీ నగర్, కెపిహెచ్బి ఫోర్త్ ఫేస్ రమ్య గ్రౌండ్, మూసాపేట్ లలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సెంటర్లలో పాల్గొని అధికారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో కూకట్ పల్లి నియోజకవర్గంలో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు . వాటి లో ఇల్లు లేని నిరుపేదలు రేషన్ కార్డులు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని వెల్లడించారు. నియోజకవర్గం లో విద్య, వైద్య, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని వీటి అభివృఎద్ధి కోసం ప్రత్యేక దృఎష్టి సాధించానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఎష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వెల్లడించారు . కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అక్రమాలకు చాలా గురయ్యాయని వాటిని సైతం ముఖ్యమంత్రితో చర్చించి అక్రమ దారులపై చర్యలు తీసుకునే విధంగా పనిచేస్తామన్నారు. ప్రధానంగా మూసాపేట్ వై జంక్షన్ బోయిన్పల్లి వై జంక్షన్ ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని నియంత్రణ కోసం ఫ్లైఓవర్ ఏర్పాటు చేసే విధంగా కృఎషి చేస్తానని తెలిపారు. కూకట్ పల్లి ప్రజల కోసం వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఎష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రధానంగా బాలానగర్లో ఇంటర్ డిగ్రీ కాలేజీలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఈ కాలేజీలు వచ్చే విధంగా చూస్తానన్నారు. ప్రజలకు మరింత వైద్యం అందించే విధంగా బస్తీ దవఖానాలు అభివృఎద్ధి కోసం వైద్య శాఖ మంత్రి దామోదర రాజీనామాతో చర్చించి వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. చెరువులు నాళాలు పూర్తిగా కబ్జాలకు గురయ్యాయని వాటి వివరాలు తీసుకుపోయి ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర అవస్థలో ఉన్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్నామన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని మండిపడ్డారు. విపరీతమైన అక్రమాలు జరుగుతుంటే వాటిపైన చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పనులను పని చేస్తున్నారా లేక కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్నారో అధికారం తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన పాలన అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి , కోప్పి శెట్టి దినేష్ కుమార్, సునీల్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేణు, సంతోష్, స్వరూప, వి రాజేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ , నయీమ్, జి సతీష్ రెడ్డి, కర్రమ్మ, మారుతి తదితరులు పాల్గొన్నారు

# సమస్యలన్నీ తప్పకుండా తీరుస్తాం

**మొదటి పేజి తరువాయి :** ఆయన దృఎష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావులతో మంత్రి ఏకాంత చర్చలు జరిపారు. జర్నలిస్టులకు ఉన్న అనేక సమస్యలలో ఎక్కువ సమస్యలు పరిష్కరించే మార్గాలతో పాటు, చిన్న , మధ్య తరగతి పత్రికల మనుగడ కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృఎతనిశ్చయంతో ఉన్నట్లు, వీలైనంత త్వరగా ఆ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో జర్నలిస్టు సంఘాల సూచనలపై ముందుకు సాగుతున్నట్లు మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన అనేక ఆర్థిక విషయాలపై తప్పుడు పనులు చేసిన ఒప్పంద ఉద్యోగులపై తొలుత చర్యలు ప్రారంభించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# మూసీ బ్యూటిఫికేషన్‌కు ముందడుగు

**మొదటి పేజి తరువాయి :** సందర్శించి అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమై అధ్యయనం చేశారు. జనవరి 3వ తేదీన మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ఎండి ఆమ్రపాలి అహ్మదాబాద్ సందర్శించారు. శనివారం(6వతేది) యమున ప్రాజెక్టును సందర్శించారు. ఆయా ప్రాజెక్టులకు అనుసంధానంగా ఉన్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి)లను, వాటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నమామి గంగా ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్(డిజి) అశోక్ కుమార్ ఐఏఎస్ (తెలంగాణక్యాడర్)తో కలిసి చర్చించారు. ఆ రెండు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల ఉన్నతాధికారులు తమ అనుభవాలను మూసీ రివర్ఫ్రంట్ కార్పొరేషన్ ఎండి అమ్రపాలికి వివరించారు. అహ్మదాబాద్ మున్సిపల్ ఉన్నతాధికారి తెన్నరసన్, సబర్మతి రివర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్(సిఇ) జగదీష్ పటేల్, జనరల్ మేనేజర్(జిఎం) సుశాంత్ భాటియా, నమామి గంగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడి) విశిష్ట, ఉన్నతాధికారులు ఎన్. కే.మదన్, పీయూష్ గుప్తా తదితరులతో మూసి రివర్ ఫ్రంట్ అధికారులు సమావేశం అయ్యారు.

# ఫండ్ రైజింగ్ ర్యాలీ నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని కొండాపూర్లోని సి ఆర్ ఫౌండేషన్లో నిరుపేదల కోసం దయాగ్నోస్టిక్ సెంటర్ను నిర్మించడానికి రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ (ఆర్ ఐ డిస్ట్రిక్ట్ 3150) డెక్కన్ ఛారిటీ 2024 కోసం ఫండ్ రైజింగ్ ర్యాలీ నిర్వహించింది రోటరీ ఇంటర్నేషనల్ యొక్క గ్లోబల్ నెట్వర్క్లో భాగమైన రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ 1988లో చార్టర్ చేయబడింది మరియు వివిధ వృత్తుల నుండి 70 మందికి పైగా సభ్యులు ఉన్నారు. ఈ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ అనేక కమ్యూనిటీ సేవా ప్రాజెక్టను పూర్తి చేయడానికి నిధులను సేకరించడానికి ఛారిటీ ఈవెంట్లను నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం కూడా ఫండ్ రైజర్ కోసం – డెక్కన్ యాక్సిలరేట్స్ ఫర్ ఛారిటీ – టైమ్, స్పీడ్ మరియు డిస్టెన్స్ కార్ ర్యాలీ. హైదరాబాద్లోని కొండాపూర్లో పేదలు మరియు నిరుపేదల కోసం దయాగ్నస్టిక్ సెంటర్ను నిర్మించడానికి సహాయంగా హైదరాబాద్ నుండి హంపి వరకు ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో 20కి పైగా కార్లు పాల్గొన్నాయి ఈ ర్యాలీ సాలిటైర్ గ్లోబల్ స్కూల్స్, అత్తాపూర్ నుండి ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనిల్ రాంచందానీ మాట్లాడుతూ మేము టైమ్, స్పీడ్ మరియు డిస్టెన్స్ కార్ ర్యాలీని నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు 100 మంది పార్టిసిపెంట్లతో మాకు అద్భుతమైన స్పందన వచ్చింది మరియు మా స్పాన్సర్లు ఉదారంగా దీని కోసం రూ.40 లక్షలు నిధుల నుండి సహకరించారు. వారికి ధన్యవాదాలు మరియు రాబోయే సంవత్సరాల్లో వారి మద్దతు కోసం ఎదురు చూస్తున్నాము అని అన్నారు.

# అయోధ్య రామయ్య అక్షింతలు అందుకోవడం అదృష్టం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షితులను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా శ్రీ రాముడి అక్షింతలు ఎంతో పవిత్రమైనవి ఇవి ప్రతి ఇంట్లో పూజ గదిలో ఉంచవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, హిల్ కౌంటీ వాసులు, 12వ డివిజన్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : వి.జగదీశ్వర్ గౌడ్

మియాపూర్,మేజర్ న్యూస్ : అట్టడుగు వర్గాల వారికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనేది ప్రభుత్వ ధ్యేయమని, ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఐదు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించేందుకు యంత్రాంగం మొత్తం ప్రజల వద్దకే వచ్చిందని, అట్టడుగు వర్గాల వారికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనేది ప్రభుత్వ ధ్యేయమని, ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించిందన్నారు. మిగతా పథకాలు అందడానికి ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మీరు చెప్పిన విధంగా ఇంటింటికి వస్తాయని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కృష్ణ ముదిరాజ్,నాగేశ్వరరావు, జి.వి.రెడ్డి, మనెపల్లి సాంబశివరావు,నరేందర్




గౌడ్,శేఖర్ ముదిరాజ్,నడిమిట్టి కృష్ణ,ప్రసాద్,కాలనీ అధ్యక్షులు నారాయణ రావు,పత్రాప్ రెడ్డి,రామ రాజు,మధుసూదన్ రావు,రంగా రావు, వెంకట్రామిరెడ్డి, సాంబశివరావు,రమేష్, అమర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 27 అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ రంజిత్ రెడ్డి





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణం లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి (విగ్రహ దాత) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు అభయాంజనేయ స్వామి 27 అడుగుల భారీ విగ్రహ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు భక్తులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారిని స్నేహా శబరీశ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని చేనేత, జౌళిశాఖ అదనపు డైరెక్టర్‌గా పాతచోటుకే చోటుకే ప్రభుత్వం బదిలీ చేసింది. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా స్థానంలో ఐఎఎస్ అధికారిని స్నేహా శబరీశ్ ను నియమించింది.

## వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్ 'జెనీకనెక్ట్ఆర్ఎక్స్' ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉప్పలూరి కే హెచ్ పర్సనలైజ్డ్ మెడిసిన్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జెనీకనెక్ట్ఆర్ఎక్స్' ను ఏఐజీ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ ఛైర్మన్, చీఫ్ డాక్టర్ డీ నాగేశ్వర్ రెడ్డి జూబ్లీ హిల్స్ లో శుక్రవారం ప్రారంభించారు. ఇది ఉప్పలూరి గ్రూప్‌లో భాగమైన డయాగ్నస్టిక్ వింగ్ అయిన జెనీపవర్ఆర్ఎక్స్ లో ఒక వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో పర్సనలైజ్డ్ మెడిసిన్ ప్రామాణిక అభ్యాసంగా మారాలన్నారు. ఈ విషయంలో పరిశోధనలు జరగాలన్నారు. ప్రతి ఒక్కరికీ కచ్చితమైన, సమర్థవంతమైన, సరసమైన పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం అనేది కీలకం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయేందర్ తుల్లా మాట్లాడుతూ జెనీకనెక్ట్ఆర్ఎక్స్ జన్యు సమాచారాన్ని డీకోడ్ చేయడం ద్వారా డ్రగ్ డిస్కవరీలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. మరింత ప్రభావవంతమైన చికిత్స కోసం పర్సనలైజ్డ్ చికిత్సను ప్రారంభించాలన్నారు. ఇది ఔషధ ఆవిష్కరణలో విప్లవాత్మకమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా జెనీపవర్ఆర్ఎక్స్ డాక్టర్ కళ్యాణ్ ఉప్పలూరి మాట్లాడుతూ జెనీకనెక్ట్ఆర్ఎక్స్ ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది కచ్చితమైన వైద్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మెదడు క్యాన్సర్, మోనోజెనిక్ డయాబెటిస్, పార్కిన్సన్స్ వ్యాధి, అధిక కొలెస్ట్రాల్, ఆటిజంపై దృష్టి సారించామని తెలిపారు. మా ప్రాసెస్ పేటెంట్ అప్లికేషన్ ఆవిష్కరణ పట్ల మా అంకితభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమ చల్లా మాట్లాడుతూ ఏఐజీ హాస్పిటల్స్‌తో మా సహకారం ఫార్మాకోజెనోమిక్స్ అధ్యయనానికి దారితీసిందన్నారు. జెనీకనెక్ట్ఆర్ఎక్స్ ఆవిష్కరణ సంభావ్య అణువులను అంచనా వేయడానికి, అంతర్గత డేటా, ప్రపంచ వనరులు, అత్యాధునిక నమూనాలను అనుసంధానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్స్ వైస్ ఛైర్మన్ పెన్మెత్స వెంకట సుబ్బ రాజు, సీఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్, సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ప్రొఫెసర్ సీహెచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటోసోలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

### పరీక్ష ఏదైనా విజయం శ్రీ చైతన్య విద్యార్థులదే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అబ్దుల్లాపూర్ మెట్ట్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నవంబర్ మాసంలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో మూడవ తరగతి నుండి ఎనిమిదోవ తరగతి వరకు 78 మంది విద్యార్థిని, విద్యార్థులు రెండవ లెవెల్‌కు ఎంపికయ్యారని ఏజీఎం ఖాసీం ఆలీ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో జరిగిన విద్యార్థుల అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ హరీష్ గౌడ్ విద్యార్థిని, విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నవంబర్ నెలలో మొదటి లెవెల్ లో 78 మంది ఉత్తీర్ణత సాధించి రెండవ లెవెల్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకు యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని విద్యతో పాటు ఇతర పోటీ పరీక్షలకు కూడా ప్రత్యేకమైన శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. శ్రీ చైతన్య స్కూల్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, చైర్ పర్సన్ శ్రీవిద్యా, కో ఆర్డినేటర్ రమేష్, విద్యార్థిని/ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీకాంత్, ప్రైమరీ ఇంఛార్జి అనూష, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మనీషా,టీచర్స్ పల్లవి, అతీయ బేగం, స్వప్న అనూష, శ్రీలత, కోటీశ్వరి, రేణుక, కీర్తి, వర్ష, నాగేశ్వరి, కరాటే మాస్టర్ మహేష్, అకౌంటెంట్ స్వాతి, క్యాంపస్ ఇంచార్జ్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖను గ్రేటర్ హైదరాబాద్ బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్, కాంగ్రెస్ పార్టీ లీడర్ మంత్రి నివాసంలో ఆమెను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రజాపాలనలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులలో భాగంగా శుక్రవారం బోరబండ డివిజన్, రాజ్‌నగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌడ నర్సింహ్మా, మహేశ్ కాసుల, లక్ష్మణ్, మహిళా గ్రూపుల ప్రతినిధులు దనలక్ష్మి, సరితాయాదవ్, కృష్ణవేణి, సరళ, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేయాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి కృ ఎషి చేయాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శనివారం 125- గాజుల రామారం డివిజన్ పరిధిలోని వొక్షిత్ ఎంక్లేవ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి బోధించడంలో ప్రి ప్రైమరీ స్కూల్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు రషీద్ బేగ్, అడ్వకేట్ కమ లాకర్, ఇబ్రహీం, చౌదరి, చిట్ల వెంకటేష్, జునైద్, వోక్షిత్ ఎంక్లెవ్ అధ్యక్షులు వై. గోపాల్ రెడ్డి, కాలనీ వాసులు ప్రసాద్, ఆనంద్ రెడ్డి, శివ కుమార్, సత్యనారాయణ, ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ నిర్వాహ కులు దిలీప్, రూమా, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో

# అయోధ్య భవ్య శ్రీ రామ మందిరం అక్షింతల పంపిణీ



జగద్గిరిగుట్ట, మేజర్ న్యూస్:అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేసి అయోధ్య నుండి ప్రత్యేకంగా పంపించిన అక్షింతలను శనివారం జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సగర సంగం సభ్యులు మాట్లాడుతూ 500 సంవత్సరాల భారతీయుల శ్రీరామ మందిరం నిర్మాణ కల నెరవేరిన వేళ అయోధ్య మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ నాడు మన ప్రాంతంలో కొలువైన శ్రీ భగీరథ మహర్షి శ్రీరామ ఆంజనేయ స్వామి ఆలయాల దగ్గర అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించాలని 21 22వ తేదీలలో భజన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించాలని పూర్తి కుటుంబాల సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాలుపంచుకొని ఆ భగవంతుడు ఆశీస్సులు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సగర సంగం అధ్యక్షులు ఆర్కే దయాసాగర్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, కోశాధికారి వేముల సుదర్శన్, సగర సంగం నాయకులు కె.పి రామ్ సాగర్, కేపీ రాములు సాగర్, ఎం రాములు సాగర్, రాచాల శ్రీనివాస్ సాగర్, గోపాల్ సాగర్, ఏ కొండయ్య సాగర్, ఏన్ రామకృాష్ణ సాగర్, డి శ్రీరాములు సాగర్, చంద్రమోహన్ సాగర్, బాలరాజ్ సాగర్, వెంకటరమణ సాగర్, శేఖర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎమ్ యూనియన్ రాష్ట్ర నూతన క్యాలండర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : నారాయణగూడాలోని ఏఐటియూసి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల 2024 సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐటియూసి రాష్ట్ర ఉపప్రధానకార్యదర్శి ఎం.నరసింహ మరియు ఎన్హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ పాల్గోని ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాతూ... ఉద్యోగులందరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.గత 20 ఏండ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) స్కీమ్లో 15వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు.కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో నడుస్తున్న ఈ స్కీం ఉద్యోగులకు, వేతనాలు చెల్లించక పోవడం సిగ్గు చేటని విమర్శించారు.వీరికి 2016 సుప్రీం తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి మరోమారు యూనియన్ తరువున విజ్ఞాపన పత్రాలు అందించ నున్నట్లు పేర్కొన్నరు. ఈకార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి డి. బావు యాదవ్, ఉపాధ్యక్షులు ఎస్.వర లక్ష్మి, హను మకొండ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి ,మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధి పేట రాజేశ్వరి,నాయకులు బాల సుబ్రమణ్యం, నరసింహ,సుమన్,ఎన్హెచ్ఎం నాయకులు రేణుక, స్వరూప,సత్య నారాయణ, సంగీత, మధుసూధన్, ఉప్పలయ్య,రాజు తదితరులు పాల్గోన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మాగంటి గోపీనాథ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని సుల్తాన్‌నగర్‌కు చెందిన 14 మంది ఆడపడుచులకు 14,01,624 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, నేతలు జావిద్, అజర్, అజీం, ఎండి.సర్దార్, ముజ్జు, వాజిద్, దాసి శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ , రూపేష్ , శివ, నర్సింహా, నట్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కవుల సమ్మేళనం



**ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :** ఏబీపీ సంక్షేమ సంఘం/పద్మశాలి కవి వర్యుల సంఘం/నవ భారత నిర్మాణ సంఘం ఆధ్వర్యం లో కవిసమ్మేళనం రవీందభ్రారతి లో నిర్వహించారు.సాహిత్య పద్మ పురస్కారాలు ప్రదానం చేసారు.మాజీ రాజ్యసభ సభ్యుడు వీ. హనుమంత రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సామాజిక న్యాయం కోసం ప్రజా సేవా కోసం తాను అంకిత మయిన్నట్లు తెలిపారు.డబ్బే సమాజం లో అధిక ప్రాధాన్యత పొందుతుందని అన్నారు.నేటి సమాజానికి తగ్గట్లుగా కవులు రచనలు చేసినపుడే ఆదరణ లభిస్తుందని అన్నారు.పోచం సుజాత కవి సమ్మేళ్ళనం నిర్వ గించారు..30మంది కవులు కవితా గానం చేసారు.

## రామ నామంతో సకల పాపహరణం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం.. రామరాజ్యం రమణీయం. శ్రీరాముని పట్టాభిషేకం సకల జనులను పరవశింపజేసే ఓ అద్భుతఘట్టమని, లోకరక్షకుడు.. సుపరిపాలనాదక్షకుడు.. ధర్మనిరతుడు అయిన శ్రీరాముడు అంటే హిందూ మతాన్ని ఆచరించే అందరికీ ఎంతో భక్తి. రామ నామామృాఎతం సకల పాపాలను హరించి వేస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకమని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర సభ్యుల శనివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ మహిళా ప్రెసిడెంట్ సబిత జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓక్రిడ్జ్ పాఠశాల కాస్నివాల్ ఫెస్టివల్‌లో సందడి చేసిన సుమ, రోషన్ కనకాల



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని ఓక్రిడ్జ్ పాఠశాలలో కాస్నివాల్ ఫెస్టివల్ను ఘనంగా నిర్వహించారు. ఈవెంట్కు యాంకర్ సుమ, నటుడు రోషన్ కనకాల హాజరై చిన్నారులతో కలిసి సందడి చేశారు.యాంకర్ సుమ మాట్లాడుతూ ఈ రోజు ఇక్కడ నా కొడుకుతో కలిసి కాస్నివాల్ లో ఉండటం చాలా గర్వంగా ఉంది, రేపటి కోసం పని చేస్తున్న పిల్లలు చాలా గర్వపడుతున్నాను.



## చందానగర్ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం

### కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ







చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీవారి జన్మనక్షత్రం శ్రవణం సందర్భంగా శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి , వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ , ఓ.వెంకటేష్, రామచంద్ర రెడ్డి, సందీప్ రెడ్డి, మధుకర్ ,వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంచి మేనేజర్‌గా పూర్ణిమ సేవలు అమోఘం

- ఖాతాదారుల గుండెల్లో చిరస్థాయిగా ముద్రవేసుకున్న పూర్ణిమ
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగు



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తూ, బ్యాంకు లక్షాలను సాధించడంలో బ్రాంచి మేనేజర్ పూర్ణిమ చేసిన కృషి ఆమోఘమని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజీనల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వివిధ బ్యాంకుల మధ్య విపరీతమైన పోటీ ఉన్న తరుణంలో ఖాతాదురులను కాపాడుకోవడం అంటే అంత సులువైన విషయం కాదన్నారు. కానీ బ్రాంచి మేనేజర్ గా పూర్ణిమ బాధ్యతలు నిర్వహించిన అన్ని బ్రాంచీల్లో వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రాంనగర్ తెలంగాణ గ్రామీణ బ్రాంచి మేనేజర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఖాతాదారులు కూడా హాజరయ్యారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బ్యాంకు రీజినల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగి పదవీ విరమణ అనేది అతి సహజమన్నారు. అయితే విధుల నిర్వహణలో మనం సాధించిన ప్రగతిని ప్రతి ఒక్కరూ గుర్తుకు పెట్టుకునే విధంగా ఉండాలన్నారు. అప్పుడే మన తోటి ఉద్యోగులే కాకుండా ప్రతి ఒక్కరి గుండెల్లో పదికాలల పాటు చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. పదవీ విరమణ అనంతరం ఇదే మనకు చెప్పలేనంత సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పూర్ణిమ తన ప్రశాంత జీవితం మరింత ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకుడు రాజ్ కుమార్, రిజైర్డ్ బ్యాంకు మేనేజర్ రాంచందర్ తో పాటు మహేశ్వర్, నాగధర్, చల్లా వినోద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్ షైన్ బేకరి యజమాన్యం ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్ ను పూర్ణిమ కట్ చేశారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృాఎద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జిహెచ్ఎంసి ఏఈ పవన్ తో కలసి శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా సీసీ రోడ్ నిర్మాణం, దోబీ ఘాట్ భవన నిర్మాణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృాఎద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తి చెయ్యాలని సూచించారు. డివిజన్ పరధిలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు సహకారంతో అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్ననామని తెలిపారు . ఈ కార్యక్రమంలో వీరేశం గుప్తా, అశోక్ , రజక ఎట్టయ్య స్వామి, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలి : హరివర్ధన్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృాఎషి చేయాలనీ, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతీ సంక్షేమ పథకాన్ని నియోజకవర్గం ప్రజలకు అందేలా కృాఎషి చేయాలనీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిసూచించారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోలన్ రాజశేఖర్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఆయా డివిజన్లో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శనివారం తన జన్మదినం సంద ర్భంగా శనివారం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సం దర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గంగాధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బిలోని రమ్య గ్రౌండ్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మహిళల్లో సృాఎజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమ్నారు. సంక్రాంతి పండుగ ప్రకృాఎతి పండుగ అని తెలిపారు. సాంస్కృాఎతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు. ముగ్గుల పోటీల్లో గెలుగుపొందిన వారికి ప్రథమ, ద్వితియ, తృాతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి వీర మహిళలు ముంతాజ్ , ఎర్ర సత్యా , పుష్పలత, సరోజినీ దేవి, జనసేన నాయకులు మండలి దయాకర్ , కొల్లా శంకర్ , కిషోర్ నాగరాజు, అంజి,సత్యసాయి, సుబ్బు , షణ్ముఖ , శ్రీనివాస్ గోవిందా , కమలాకర్ , వెంకట్, శివ మోటే పల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముల వారి అక్షింతలు భక్తులకు అందజేసిన ఆలయ కమిటీ పాలకవర్గం



కర్మన్ ఘా, మేజర్ న్యూస్ :అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర వారిచే కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయమునకు అందించబడిన శ్రీ అయోధ్య రాముల వారి అక్షితలకు ఈ రోజు ఉదయం శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి అభిషేకానంతరము శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, ధర్మకర్తల ఆధ్వర్యములో భక్తులకు వితరణ చేయడం జరిగింది. కార్యక్రమములో ఆలయ చైర్మన్ శ్రీ నల్ల రఘుమా రెడ్డి దంపతులు, ధర్మకర్తలు శ్రీ మధు సాగర్, ముద్దా కళ్యాణ్ చక్రవర్తి, ఆలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# శివసిందు చౌరస్తాలో ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రారంభం

**● నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం ● బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివసింధూ చౌరస్తాలో నూతనంగా ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రారంభమయింది. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ లు హాజరై బిర్యాని సెంటర్‌ను ప్రారంభించారు. నగరంలో రోజు రోజుకు బిర్యాని ప్రియులు పెరుగుతున్నారని వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎస్‌పి బిర్యాని సెంటర్ నిర్వాహకులు శుచి, శుభ్రత పాటిస్తు నాణ్యమైన ఆహార పదార్ధాలను అందించాలని ఈ సందర్బంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శుచి, శుభ్రత పాటించడంతో పాటు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా స్వచ్ఛమైన ఆహార పదార్ధాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని తద్వారా ఎస్‌పి బిర్యాని సెంటర్ పేరు ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు. వనస్థలి పురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల కాలనీల వాసులకు స్వచ్ఛమైన, నాణ్యమైన రుచికరైన బిర్యానిని అందించాలనే లక్ష్యంతో ఎస్‌పి బిర్యాని సెంటర్‌ను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు పాటి వరప్రసాద్ తెలిపారు. స్వచ్ఛమైన నెయ్యితో, సొంత తయరీ మసాలాలతో రుచికరమైన బిర్యాని అందించడమే ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రత్యేకత అని ఆయన వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాటి వరప్రసాద్, శివారెడ్డి, ప్రశాంత్, గణేష్, బిజెపి డివిజన్ పార్టీ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్య క్షులు విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో జరుగుతున్న శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞంకు భక్తుల నుంచి విశేష స్పందన







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో జనవరి 1వ తేదినుంచి ప్రారంభం అయిన "అమృత్ మహోత్సవ్ –శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం" ప్రవచనాలను శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ప్రియ శిష్యుడు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌చేత నిర్వహిస్తున్న "అమృత్ మహోత్సవ్ – శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" ప్రవచనాల బోధన కార్యక్రమానికి ప్రతినిత్యం భక్తులనుంచి విశేష స్పందన వస్తోంది. శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రధానంగా శ్రీకృష్ణుడి రాస్ లీలా,ఉద్ధవ్ చరిత్ర,శ్రీకృష్ణ రుక్మిణి వివాహం దృశ్యా ఘట్టాలు భక్తులను ఎంతో ఆకట్టుకోవడంతో భక్తులందరు భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా బాల్‌యోగి బ్రహ్మర్షి అమృత్‌దాస్ ఖాకీజీ మహరాజ్ శ్రీమద్ భాగవత్ కథా ప్రవచనాల్లో భాగంగా శ్రీకృష్ణుడి రాస్‌లీలా,ఉద్ధవ్ చరిత్ర,శ్రీకృష్ణ రుక్మిణిల వివాహలకు సంబంధించిన ప్రవచనాలను భక్తులకు ఎంతో చక్కగా బోధించి,భక్తుల ఆదరణను చూరగొన్నారు. భాగవత్ కథా ప్రవచనాలకు జంట నగరంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలిరావచ్చి,ఎంతో భక్తి,శ్రద్ధలతో బ్రహ్మర్షి అమృత దాస్ ఖాకీజీ మహరాజ్ అధ్యాత్మిక ప్రవచనాలను భక్తి,శ్రద్ధతో ఆలకించారు. అనంత రం భక్తులందరు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌ను దర్శించుకుని, ఆయనకు సాష్టాంగ నమస్కారాలుచేసి,మహరాజ్‌ద్వారా తగిన ఆశీర్వాదం తీసుకున్నారు. చివరగా భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహరాజ్ శిష్యులు ఎంతో శ్రద్ధతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేసిన డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్ న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అండ టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఏం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ప్రతి నెలలో రెండు,మూడు సార్లు రోగుల సహాయకులకు ఇతరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సుమారు 500 మంది ఆసుపత్రి ఇన్‌పెషంట్,అటెండర్‌లకు పరిశుభ్రమైన అన్నంను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కుటుంబం,స్నేహితులు,యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని అసాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె. శ్రీనివాస్,ఖాలీద్,వైదిక్, ఎం.ఎన్.జె. యూనిట్ కార్యదర్శి బి. శివకుమార్,ఈ.ఎస్.ఐ.రాజ్‌కుమార్,మహ్మద్ చౌష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంద్రోని క్రాంతి స్కూల్ కేంద్రంను సందర్శించిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన పథకాల్లో తగిన లబ్దిపొందేందుకోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం కార్వాన్ నియోజకవర్గంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు కురకుల కృష్ణ,చంటీబాబు,ముంగి రఘుపాల్‌రెడ్డిలుకల్సి ప్రత్యేకంగా క్రాంతి స్కూల్‌వద్ద ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న స్థానిక ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాల అమలు గురించి వారికి క్లుప్తంగా వివరించారు. ప్రజా పాలన కార్యక్రమానికి కార్వాన్ నియోజకవర్గం ప్రజలనుంచి విశేషస్పందన లభించిందని,అర్హులైన వారందరికి తప్పకుండా ప్రభుత్వ పథకాల్లో తగిన లబ్ది కలుగుతుందన్నారు.

## మల్లంపేట్‌లో మార్మోగిన శ్రీరామ నామస్మరణ



దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీరామ నామస్మరణతో మల్లంపేట్ మార్మోగింది. అయోధ్యలోని శ్రీరామ మందిరంలో జనవరి 22న బలరాములు కొలువుదీరనున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అక్షింతలను శోభాయాత్ర వైభవంగా సాగింది. శ్రీరామ నామంతో వీధులన్నీ మార్మోగాయి. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లోని ప్రణీత ప్రణవ్ లీఫ్ లో శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అయోధ్య రామ్ మందిర్ నుండి వచ్చిన అక్షింతలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కాలనీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ అయోధ్యా నుండి వచ్చిన అక్షింతల స్వాగత కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కాలనీలో ప్రతి ఇంటింటికీ పల్లకి సేవతో వెళ్ళి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ బాషి, జనరల్ సెక్రటరీ గజేందర్ రెడ్డి, కాలనీ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మోహనం



నల్లారి హెత్విత కూచిపూడి రంగ ప్రవేశం రవీంద్రభారతి లో సమ్మోహనం గా సాగింది. మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువు దీపికా రెడ్డి శిష్యురాలు హెత్విత

**ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్**



మీర్‌పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృాఎష్ణనగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎమ్మెల్యే ని, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఎం.వి.రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.దేవ్ రాజ్, కార్యదర్శులు సేనాపతి, ఏ.బాలయ్య గౌడ్, ఏ.అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గాలయ్య, ఎస్.రామకృాఎష్ణ, పివి రమణ, ఫైనాన్స్ సెక్రటరీ పి వెంకట్ రెడ్డి, సలహాదారు పి.లక్ష్మారెడ్డి, డి.ఆదిరెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, దయానంద్, జ్ఞానేశ్వర్, కల్చరల్ సెక్రటరీ డి.సాయన్న, ఎండీ అంకూస్, కాలనీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, మరియు స్థానిక నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, చారి, మల్లేష్ గౌడ్, దుర్గారెడ్డి, రామకృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు కూకట్‌పల్లి ప్రజలను కాపాడుకుంటా



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో డివిజన్ కు సంబంధించిన అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనను రాష్ట్రంలోనే రెండవ భారీ మెజార్టీ సభ్యునిగా గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేపిహెచ్బి డివిజన్లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.. డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు కూడా గెలుపులో కీలక పాత్ర వహించారని వీళ్ళందరికీ కూడా ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.. అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించి నేడు అభివృద్ధికి మారుపేరుగా కూకట్ పల్లి నియోజకవర్గంను తీర్చిదిద్దామని తెలిపారు. ఇకముందు కూడా పార్టీలు ఏమైనా సరే అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళతామని అన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటానని అన్నారు. అలాగే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలామంది దళితులు ఇప్పటికే దళిత బంధుకు దరఖాస్తు చేసుకున్నారు అని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో దళిత బంధు రద్దు చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కృషి చేస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సన్మానం



ఉప్పల్ నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారి సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని పాదుకలను దర్శించుకున్న స్వర్ణ కార సంఘం ప్రతినిధులు

## పాదుకల తయారీ దారు పట్టంపల్లి రామలింగాచారికి సత్కారం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నగరంలోని బోయినపల్లిలో అయోధ్య శ్రీ రాముని పాదుకలను తయారు చేస్తున్న బ్రహ్మ శ్రీ పిట్టంపల్లి రామలింగాచారిని తెలంగాణ స్వర్ణ కార సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అయోధ్య శ్రీ రాముని పాదుకలను తాకడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మ శ్రీ వింజమూరి రాఘవాచారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌చారి, పోతులూరి చారి, సంతోష్‌చారిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం యావత్తు ఎదురు చూస్తున్న అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని అయోధ్య శ్రీ రాముని అక్షితులు ఇంటింటికి పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమైన విషయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అయోధ్య శ్రీ రాముడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజం ఏర్పాటు కావాలని వారు ఆకాంక్షించారు.



# ఘనంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకులు



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం గోపనపల్లి లోని ఆయన కార్యాలయంలో అభిమానులు,బిజెపి పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, అభిమానులు, యువకులు, మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి సత్యనారాయణకు ఎన్జీఓల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజలమండలి భూగర్భ జల వనరుల విభాగం సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణను ఖైరతాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో ఎన్జీఓలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువా కప్పి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అడ్వైజర్ గున్నా కృష్ణచంద్రారెడ్డి, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ సిఈఓ టి. సురేందర్, పుష్పగిరి, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు పుష్పయాదగిరి, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సిఈఓ కె. సుభాష్‌చంద్ర, గరిదర్, శివారెడ్డి, అనూష తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు మరియు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. హాజరయ్యారు ఈ ముగ్గుల పోటీల్లో విద్యర్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న అందరి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను గుర్తించడమే కాకుండా వారి అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాకేష్, అనితరాణి, అరుణాదేవి, గాయత్రి, సరిత, హరిశ్చంద్ మరియు సిబ్బందితో పాటు స్థానిక నాయకులు గడియారం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య బ్రహ్మ దుర్భాకుల వెంకటేశ్వర్లు, గిరిజ దంపతుల కూతురు మౌనిక , ఎర్రవల్లి అనంత పద్మనాభరావు రమ దంపతుల కుమారుడు అవిష్ తేజ నగరంలోని మెహదీపట్నం కినార గ్రాండ్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్ రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఇన్ఫర్మేషన్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ ఎంసీలో నిధులు లేకపోవడం వలన కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. కాలనీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శోభన్ కుమార్, సంక్షేమ సంఘం సభ్యులు ఫణి కుమార్, నారాయణ, రామి రెడ్డి, రమణ, వెంకటేశ్వరరావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధునికి అండగా నిలిచి పింఛన్ వచ్చేలాగా చూడండి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఓ వృద్ధుడి పరిస్థితిని గమనించి, వారి మనసు చలించి, అండగా నిలిచి సహాయం చేసేందుకు మానవీయ కోణంలో ఆలోచించి అక్కున చేర్చుకున్నారు సమైక్య అధ్యక్షురాలైన శ్రీదేవ కరుణ, బస్తీ సెక్రెటరీ కవితలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈయన పేరు ఎల్లయ్య ఇద్దరు కుమారులు అత్యంత నిరుపేద వయసు 70 సంవత్సరాలు. ప్రస్తుతం ఈయన చింతల్ కాశీ విశ్వనాథ ఆలయం పక్కన ఒక చిన్న గద్దెపై పడుకుంటూ బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నాడు. బిక్షాటన చేసుకుంటూ గుడికి వచ్చే భక్తులు ఇచ్చే ప్రసాదాన్ని తీసుకొని అత్యంత దుర్భర జీవితాన్ని గడువుతున్నాడు. ఒక కుమారుడు ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తున్నట్టు చుట్టుపక్కల వారు తెలియజేసారు. ఆయన కుమారుడు సరైన ఆదాయం లేక కేవలం ఒక్క రూమ్ లోనే భార్యాభర్తలు పిల్లలతో ఉంటున్నట్టు తెలియజేసారు. ఈ మధ్యనే మున్సిపల్ వారు గుడి పక్కనే గవర్నమెంట్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ సెంటర్ను ప్రారంభించడం జరిగింది. ఆయన దీన పరిస్థితిని గమనించి అతని వివరాలు ఆరా తీయడం జరిగింది. ఇతను వివరాలు సేకరించగా వృాఎద్ధాప్య పెన్షన్ కు అర్హుడని నిర్ధారించుకొని అభయహస్తం పథకం వృాఎద్ధాప్య పెన్షన్ గురించి దరఖాస్తు చేయించడం జరిగింది. స్థానికంగా ఉన్నటువంటి స్థానికులు ఈయనకు పెన్షన్ మంజూరు చేయించినట్లయితే మీరు ఎంతో ఆదుకున్న వారు అవుతార అని అన్నారు. పెన్షన్ వస్తుంటే ఈయన కుమారుడు కూడా ఇతని తీసుకెళ్లి దగ్గర పెట్టుకుంటాడని వారందరూ తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఈ మధ్యనే వృాఎద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రస్తుతం ఈయనకు బ్యాంక్ అకౌంట్ లేనందున సోమవారం రోజు బ్యాంకుకు తీసుకెళ్లి ఎకౌంటు ప్రారంభించాలని నిర్ణయించడం అయినది. గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పథకాలను ఇలాంటి నిరుపేదలకు నిరాశ్రయులకు గుర్తించి అమలు చేసినట్లయితే వారి జీవితంలో కొంతలో కొంతైనా వెలుగులు నింపవచ్చు.

# నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తా

## రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



దుందిగల్ మేజర్ న్యూస్ : హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానాని, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూవాళ్ల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని, నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తానాని రాచకొండ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ బాబు అన్నారు. శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పరమేశ్వర్ రెడ్డిలు రాచకొండ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సుధీర్ బాబుకి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ సుధీర్ బాబు మరింత పట్టుదలతో శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా నిక్కచ్చిగా సేవలందిస్తారని అన్నారు. విధి నిర్వహణలో ఆయన నిక్కచ్చిగా వ్యవహ రిస్తారని అన్నారు.

# పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు లభించేలా కృషి

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ మున్సిపల్ డివిజన్లకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ శనివారం సీతాఫలమండి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో సంక్షేమ పథకాలను అందించగలిగామని, అన్ని వర్గాలకు చెందిన వారికి ప్రయోజనం చేకూర్చగలిగామని తెలిపారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, నేతలు లింగాని శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. తమకు రావాల్సిన చెక్కులకు ప్రజలు ఎవరికీ డబ్బులు చెల్లించరాదని పద్మారావు గౌడ్సూచించారు. 27 మందికి కళ్యాణ లక్ష్మి దాదాపు 27 లక్షల రూపాయల విలువచేసే చెక్కులను ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అందించారు.

# ఇంటింటికీ అయోధ్య శ్రీరామయ్య అక్షింతలు

## - జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లో అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు అందిస్తున్న గడపగడపకూ శ్రీరామ జన్మభూమి యొక్క అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్ -3, శివం హిల్స్ కాలనీ, విజయ నగర్ కాలనీ, తంగిరిల్లా అపార్ట్మెంట్స్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు పవిత్రమైన అక్షింతల వితరణ కార్యక్రమం ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రణాళిక చేపట్టారని, అందులో భాగంగా అక్షింతలను ప్రతి ఇంటికి చేరే విధంగా భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామస్మరణలతో భజన చేస్తూ, భక్తి పాటలు పాడుతూ ఈరోజు ఈ కాలనీలో పూర్తి చేసుకొని ప్రతి రోజు కొన్ని ప్రాంతాల కాలనీలు, బస్తీలను ఎంచుకొని



అక్షింతల వితరణ చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఈ అక్షింతలు రాని వారు ఉంటే మాన్సూరాబాద్ కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు, ఆర్ ఎస్ ఎస్ నాయకులు, మహిళలు, బీజేపీ నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం

## -హాజరైన టీఎస్ ఆర్టిసి ఎండి విసి సజ్జనార్



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : మియాపూర్ బస్ డిపో 2లో వనభోజనాల కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శంకర్రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరై మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పుడూ వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారన్నారు. కొంత ఉపశమనం కలిగించాలనే ఆలోచనలతో రెండు విడతలుగా వనభోజనాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో భాగంగా డిపోలో ఉద్యోగులు అందరూ ఆటపాటలతో చాలా సరదాగా గడిపారన్నారు. టీఎస్ఆర్టీసీ లో వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులు అందరూ స్నేహపూర్వక వాతావరణంలో కలిసి వనభోజనాలు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి అనే పథకం అద్భుతంగా అమలవుతుందన్నారు. మహిళలు ఆర్టీసీ లో ప్రయాణం చేసేటప్పుడు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకొని సిబ్బందికి సహకరించాలన్నారు. అనంతరం ఉద్యోగంలో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్, మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ ఆశీర్వాదం తీసుకున్న పరమేశ్వర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులురిక్కల పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ మర్యాదపురం కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు , డివిజన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , వార్డ్ మెంబెర్ కార్తీక్ రావు , డివిజన్ ఉపాధ్యక్షులు అల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిడికిటి గోపాల్ చౌదరి పౌరులకు సేవలు



కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గ అభివృాఎద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆదేశాలకు అనుగుణంగా, కె పి హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డ్ ఆఫీసులో, అభయ హస్తం, సేవా కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి గత వారం రోజులుగా పౌరులకు సేవలు అందిస్తున్నారు. టి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కృాఎష్ణకుమారి. అనురాధ. పూజ. తదితరులతోపాటు మహిళా కార్యకర్త సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులకు శ్రీకారం

● నైని బొగ్గు బ్లాక్ ప్రారంభం కోసం ముమ్మర యత్నాలు ● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సారథ్యంలో త్వరలో ఒడిశా పర్యటన, ● ఇతర గనుల ప్రారంభానికి కాలయాపన లేకుండా మిగిలిన అనుమతులు పొందేలా దిశా నిర్దేశం

● సింగరేణిలో కొత్త గనులపై సమీక్షలో ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈ ఏడాది సింగరేణిలో ప్రారంభించే 4 కొత్త గనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో మరి కొన్ని నూతన బొగ్గు బ్లాకుల సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణిలో కొత్త గనులపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన పలు అంశాలపై లోతుగా చర్చించారు. నూతన గనులపై తగిన కార్యాచరణతో ముందుకెళ్లాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించాల్సిన నాలుగు కొత్త గనుల ప్రణాళికలు,పనుల పై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఒడిషా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాకు ప్రస్తుత పరిస్థితి పై చర్చించిన ఆయన, చివరి దశ అనుమతులకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వసహకారం కావాల్సి ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని ఒడిశా ముఖ్యమంత్రితో చర్చించేందుకు ఈనెల మూడో వారం భువనేశ్వర్ వెళ్తున్నారని.. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనితో ఈ బ్లాకు సంబంధించిన చివరి అనుమతులు పూర్తయి అతి త్వరలోనే ఇక్కడ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ఆయన ఆశాభావం ప్రకటించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని, అయితే తొలి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గును సమీపంలోని రైల్వేసైడింగ్ కు తరలించడానికి కాంట్రాక్ట్ కూడా అప్పగించడం జరిగిందన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించాల్సి ఉన్న వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి మిగిలిన అనుమతులు పూర్తిచేసుకుని ఈ ఏడాది కనీసం 30 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేందుకు సన్నద్ధం కావాలని ఆయన సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ గని నుండి ఏడాదికి 43 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. అలాగే ఇల్లెందు ఏరియా లో ఏడాదికి 20 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ప్రారంభించనున్న రోంపెడు ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఏడాది కనీసం 10 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. బెల్లంపల్లి ఏరియా లో ప్రారంభించాల్సి ఉన్న గోలేటి ఓపెన్ కాస్ట్ గని అనుమతులు, తదితర అంశాల పైన సంబంధిత అధికారులతో చర్చించారు. ఏడాదికి 35 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా గల ఈ గని నుండి ఈ ఏడాది కనీసం 4 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో కాలయాపన జరిగితే రేట్లు పెరిగి ఉత్పత్తి వ్యయం భారీగా పెరుగుతుంది కనుక ఏరియాల జీఎంలు స్థానిక జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారుల తో సంప్రదిస్తూ అనుమతులు త్వరగా పొందాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ప్రారంభించాల్సిఉన్న రామగుండం ఓపెన్ కాస్ట్ గని,ఎంవీకే ఓపెన్ కాస్ట్ గనుల గురించి కూడా ఛైర్మన్ చర్చించారు. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా మరికొన్ని బొగ్గు బ్లాక్ లను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నాలు ప్రారంభించనున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల సింగరేణి పై నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో కొత్త గనుల ప్రారంభానికి పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారని గుర్తుచేశారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్సు అండ్ ప్లానింగ్),ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీం(సీపీపీ) జక్కం రమేశ్, జీఎం (ఎంపీ) మల్లెల సుబ్బారావు, జీఎం(ఎస్టేట్స్) సురేశ్, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, జీఎం (సివిల్) శ్రీ సూర్యనారాయణ, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమ్ పేరుతో మోసగిస్తున్న ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డఫబెట్ వెబ్‌సైట్ నిర్వాహకులు అమాయకులనుంచి ఆన్‌లైన్ గేమ్ పేరుతో అడ్డగోలుగా డబ్బులు దండుకుని వారిని నిండా మోసగించిన ఓ నిందితుడిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి,అతనివద్దనుంచి కోటి 40లక్షల నగదు,23మొబైల్ ఫోన్లు,3హార్డ్ డిస్కులు,రెండు ల్యాప్‌టాప్‌లు,36 బ్యాంకు చెక్కులు,52 డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు నగర జాయింట్ పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....హర్యానా రాష్ట్రానికి చెందిన హితేష్ గోయల్ ఢిల్లీలో బ్యాంకు ఖాతాల,మర్చంట్ ఐ.డి.లను తెరచి నకిలీ లావాదేవీలు కొనసాగిందేకు డఫాబెట్ అనే వెబ్‌సైట్ నిర్వాహకులతో ఆన్‌లైన్ గేమ్ లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హితేష్ గోయల్ స్నేహితుడు సంజీవ్‌లు దుబాయ్ ఢిల్లీలోనే నివసించేవారు. వీరు హాంగ్‌కాంగ్ దేశంలోని డఫాబెట్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని ఆన్‌లైన్ గేమ్‌ను ప్రారంభించారు. వీరి ఆన్‌లైన్ గేమ్ ఫిలిపిన్స్,దుబాయ్,హాంగ్‌కాంగ్,చైనా తదితర దేశాల్లో ఆన్‌లైన్ గేమ్ కార్యకలాపాలను కొనసాగించారు. ఆన్‌లైన్ గేమింగ్ పేరిట అమాయకులనుంచి విచ్చలవిడిగా డబ్బులను పెట్టుబడిగా పెట్టించి, చివరకి అమాయకులను నిండా ముంచివేయడంతో,ఒక్కసారిగా మోసపోయిన బాధితులు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. సోమాజీగూడ ప్రాంతానికి చెందిన ఓ బాధితుడు తనను డఫాబెట్ ఆన్‌లైన్ గేమ్ వెస్‌సైట్ నిండా మోసగించిందంటూ నగర సైబర్ క్రైమ్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకిదిగి,అమాయకులను నిండా మోసగించిన హితేష్ గోయల్‌పై తగిన నిఘా ఉంచి, ఏట్టకేలకు అతన్ని అరెస్టుచేసి,కోటి 40లక్షల నగదుతోపాటు బ్యాంకు చెక్కులు,డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ సి.పి. ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో సైబర్ క్రైమ్స్ డి.సి.పి.డి. కవిత,ఏ.సి.పి. ఆర్.జి. శివ మారుతి,టీమ్ ఇన్‌స్పెక్టర్ కె. హరిభూషణ్‌రావు,టీమ్ సభ్యులు ఎస్.ఐ. పి. సురేష్, హెచ్.సి. వి. నర్సింగ్‌రావు, పి.సి. జి. గోవింద్‌రావు, బి. రవికుమార్, జి.వెంకటేష్, సిహెచ్. రాజేష్‌కుమార్,ఏ.రాము,ఎన్.వంశీలు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ మల్కా కొమరయ్యపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్



ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో మతపరమైన కార్యక్రమాలు చేయడం సరైనది కాదు. విద్యాసంస్థలంటే సెక్యులర్ సంస్థలుగా ఉండాలి. శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోద్బలంగా ఉండాలి. విద్యార్థుల్లో జిజ్ఞాసను, ఆసక్తిని పెంచే కార్యక్రమాలు చేయాలి. కానీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ మల్కా కొమరయ్య దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మతం అనేది ప్రజల వ్యక్తిగత విశ్వాసాలకు సంబంధించింది. దానిని రాజకీయంగా వాడుకోవడం రాజ్యాంగ విరుద్ధం. దీనికి విరుద్ధంగా మతపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మల్కా కొమురయ్య పై, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ లోని హై రైస్ కాలనీ నివాసులు పద్మ నటరాజన్ దంపతుల కుమార్తె నూతన వస్త్రలంకరణ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని చిరంజీవి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శమిర్పేట సంధ్యా హనుమంత్ రావు, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, నాయకులు శ్రీశైలం, మల్లేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న పీఎంఎన్ఏఎం మేళా

## పాతబస్తీ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వెల్లడి

చార్మినార్, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా (పీఎంఎన్ఏఎం) ఈ నెల 8వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హైదరాబాద్ పాతబస్తీలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో నిర్వహించనున్నట్లు పాతబస్తీ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తివున్న వారు వ్యక్తిగత బయోడేటాతోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు వాటి జిరాక్స్ లను తీసుకొని ఈ మేళకు హాజరుకావాలని సూచించారు. 040-24461815 ఫోన్ నెంబర్ కు సంప్రదించి ఇతర వివరాలను తెలుసుకోవచ్చని, మరింత సమాచారం కోసం ... వెబ్సైట్లోకి వెళ్లి పూర్తి సమాచారం పొందవచ్చన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమ సేవలను నిరంతర ప్రక్రియగా ఉండాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం చివరి రోజు గాంధీనగర్ డివిజన్,చిక్కడపల్లి లోని వార్డ్ ఆఫీసుల వద్ద కొనగావుతున్న ప్రజా పాలన ధరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ పర్యవేక్షించారు.అసిస్టంట్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చెంద్ర, బిజెపి నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ తో కలిసిసిబ్బంది తో మాట్లాడి ఇదివరకు అందిన ధరకాస్తుల వివరాలపై ఆరాతీశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు

## ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ నియోజకవర్గంలోని పలు కేంద్రాలను సందర్శించి, అక్కడి సిబ్బందిని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఆహుతులను ఆలరించిన శ్రీ హనుమత్ వైభవం

### ప్రవచన కర్త గాజుల సత్యనారాయణమూర్తికి సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారి సహాయ సహకారంతో స్తానిక గ్రంథాలయ భవన ప్రాంగణంలో శనివారం సాయంత్రం జరిగిన శ్రీ హనుమత్ వైభవం ప్రవచన సప్తాహం ఆహుతులను ఎంతగానో ఆలరించింది. కార్యక్రమం మొదలు పండితులు వేముల రాజేశ్వర్‌రావు, జె. లక్ష్మయ్య, సిహెచ్‌విఆర్‌కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రవచన కర్త గాజుల సత్యనారాయణమూర్తిని శాలువాతో సత్కరించారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీనివాసుపురం కాలలనీ సంక్షేమ సంఘం వారి సహకారంతో కాలనీల వాసుల వీక్షణతో ప్రవచన సప్తాహం కార్యక్రమం ఘనంగా జరుగుతుందని భక్త సమాజం అధ్యక్షులు, నిర్వాహకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలియజేశారు.

## ట్రేడింగ్ బిజినెస్ పేరిట మోసగించిన ముఠాను పట్టుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యునిటీ స్టాక్స్ ట్రేడింగ్ బిజినెస్‌లో పెట్టుబడి పెడితే,అధిక లాభాలను పొందవచ్చంటూ అమాయకులను మోసగించిన ఇద్దరు నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు ల్యాబ్‌టాప్‌లు,ఆరు మొబైల్ ఫోన్లు,ఐదు చెక్కు బుక్కులు,ఆరు మొబైల్ సిమ్ కార్డులు, విభిన్న బ్యాంకుల 15 డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....సైబర్ నిందితుడు అయిన రోనక్ తన్నా అనే ఇతను బ్యాంకు ఖాతాను జుడిత్ గోన్‌సాల్వేస్‌నుంచి,సనా మహ్మద్ ఖురేషి,ఇతరులనుంచి దేశ వ్యాప్తంగా డబ్బులు వసూలు చేసి,దుబాయ్‌లోని కంపెనీలో డబ్బులు జమచేస్తే అధిక లాభాలు పొందవచ్చని వారిని నమ్మించాడు. వసూలు చేసిన ఖాతాలను మరో నిందితుడు అయిన అర్జున్ యుగ్,నితిన్‌లు దుబాయ్‌లో కమీషన్ కింద వీరు లక్షనుంచి రెండు లక్షలవరకు కమీషన్ తీసుకునేవారు. ఖాతాలో జమచేసిన డబ్బులు బాధితుడి ఖాతాలో పూర్తిస్థాయిలో పడకపోవడంతో, తాము నిండా మోసపోయినట్లు భావించి, నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో,రంగంలోకి దిగిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల వ్యాపార లావాదేవీలపై నిఘాపెట్టి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి బ్యాంకు ఖాతాల బుక్కులు,డెబిట్ కార్డులు,మొబైల్ ఫోన్లు,చెక్కు బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో డి.సి.పి. డి. కవిత,ఏ.సి.పి.ఆర్.జి.శివ మారుతి,ఇన్‌స్పెక్టర్ సిహెచ్.గంగాధర్, టీమ్ సభ్యులు ఉమా, పి.సి.సిహెచ్.సునీల్‌కుమార్,ఎం.జి.సుదర్శన్,బి. నరేష్, పి. ఆశోక్,ఎస్.సాయినాథ్‌లు పాల్గొన్నారు

సికింద్రాబాద్, మేజర్‌న్యూస్ : అయోధ్య శ్రీ రాముడి దగ్గరి నుండి వచ్చిన పూజిత అక్షతలు, ఫోటో మరియు కరపత్రం ్రా రెజిమెంటల్ బజార్లో ఇంటింటికి డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అందచేశారు. ★ఆ సీతారామచంద్రుల అనుగ్రహం మన అందరిపైన ప్రసరించాలని, దేశమంతా రామమయం కావాలని కోరుకుంటూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన రామమందిరం ప్రారంభోత్సవం అవుతున్న శుభ సందర్భంగా మన ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రజలందరూ ప్రత్యేక పూజలు చేసుకొని సాయంత్రం ఐదు రామజోతులను వెలిగించి దీపావళి పండుగ జరువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు , బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక అని తెలిపారు. ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమాని



జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక ధన్యవాదాలు.

# శనివారంతో ముగిసిన ప్రజా పాలన అభయహస్తం

## సోమవారం నుండి తాసిల్దార్ కార్యాలయంలో తీసుకోబడును



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన ప్రజా పాలన అభయహస్తంలో భాగంగా సికింద్రాబాద్‌కు నియోజకివర్గం డివిజన్‌లోని సెంటర్లలో ప్రజాపాలన మొదలైన నుంచి శనివారం వరకు డివిజన్ కాంగ్రెస్ నాయకులు సెంటర్ల దగ్గరనే ఉండి ఫామ్స్ ఇప్పిస్తూ సరిచూస్తూ ప్రజలు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూశారు. కాంగ్రెస్ నాయకుడు గంట రాజు సాగర్ మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలలకు పొకసారి ప్రజాపాలన అభయం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ అధ్యక్షుడు గంట రాజు సాగర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంత కృష్ణారావు లీగల్ నవీన్ మంద ప్రభాకర్ యువజన కాంగ్రెస్ సాయిరచంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక 127 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం, యూత్ ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృాఎతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృాఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళా వేదిక జాతీయకన్వీనర్ అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో జనవరి 21వ తేది 2024 ఆదివారం హైదరాబాదులో నిర్వహించే శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం మరియు యూత్ ఫెస్ట్ బ్రోచర్ ను ఈ రోజు హైదరాబాద్ లో ప్రముఖ కిన్నెర కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ మరియు శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి డా. సతీష్ ఎర్ర పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన ముగింపు కార్యక్రమంను పురస్కరిం చుకుని అభయహస్తం పథకాల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను శనివారం కాం గ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ గుడిమల్కాపూర్,కార్వాన్ డివిజన్‌లోని పలు స్వీకరణ కేంద్రాలను సందర్శి ంచి,అక్కడి సిబ్బందినికల్సి,దరఖాస్తుల సమర్పణకు సంబంధించి పూర్తి వివరా లను అడిగితెలుసుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతోకల్సి ప్రజలు సమర్పి ంచిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడిమ ల్కాపూర్, కార్వాన్ డివిజన్ నేతలు దుర్గా ప్రసాద్,జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు.

## అభివృద్ధి పనుల పర్యవేక్షణ : కార్పొరేటర్




హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలిసి అభివృా ఎద్ధి పనులను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ, పరమేశ్వర కాలనీ, శుభోదయ కాలనీల్లో జరుగున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. కాలనీలో వీధి చివర ఉండే ఇళ్లకు కూడా డ్రైనేజీ లైన్ కలువుకోవడానికి వీలుగా వుండే విదంగా లైన్ ఎక్స్టెంషన్ చేసి వేయాలని సూచించారు. పర్యవేక్షణలో హెచ్ ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్ బీ మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు నాయక్, నాయకులు ఎర్రవల్లి సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రేవతి ప్రసాద్ ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ విద్యార్థులు హరిహర కళ భవన్ లో నాట్య ప్రదర్శన ఇచ్చారు. ఈ నాట్యం మనోహరంగా సాగింది.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# బూత్ స్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేయాలి

### శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : బూత్ స్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేయాలనీ శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్ పాల్గొని రానున్న రోజుల్లో జనసేన పార్టీ ని డివిజన్ స్థాయిలో చేపట్టబోయే వివరాలను తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని అన్నారు. అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకుని పార్టీ బలోపేతానికి తగిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ముసు ముందు జనసేన పార్టీ సిద్ధాంతాలను నియోజవర్గస్థాయిలో ప్రతి గడప గడపకు తీసుకెళ్లే కార్యచరణ రూపొందిస్తున్నట్లు మాధవ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో ఉచిత ప్రయాణం, ఆరోగ్య సంరక్షణ

**- బస్సు ప్రయాణంలో 31 శాతం పెరుగుదల - ఈ పెరుగుదలలో సగం మంది ఆరోగ్య సౌకర్యాలు పొందడం కోసమే.. - మహిళలకు ఒక్కో ట్రిప్‌కు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు ఆదా - హెచ్ హెచ్ ఎఫ్ సర్వేలో వెల్లడి**

హైదరాబాద్, మేజర్ న్యూస్; తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ద్వంద్వ ప్రయోజనాలు కలుగుతున్నాయని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఇటీవల నిర్వహించిన సర్వేలో తేలింది. పబ్లిక్ హెల్త్ ఎన్జీవో అయిన హెచ్ హెచ్ ఎఫ్ వాలంటీర్లు రెండు వారాల పాటు నగరానికి దక్షిణంగా ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వద్ద ఈ సర్వే నిర్వహించారు. ఈ పథకం అమలు కాక ముందు ఎక్కువగా ఓల్డ్ సిటీ నుంచి 52 శాతం మంది బస్సుల్లో ప్రయాణించే వారు. ఈ పథకం అమల్లోకి వచ్చిన తరువాత ఈ సంఖ్య 81 శాతానికి పెరిగింది. అంటే 31 శాతం పెరుగుదల ఉంది. మహాలక్ష్మి పథకంతో రెండు ప్రయోజనాలు సమకూరుతున్నాయి. ఒకటి ఉచిత ప్రయాణం, రెండు ఆరోగ్యం సంరక్షణ.. 31 శాతం స్థూల పెరుగుదలలో దాదాపు సగం మంది లేదా 15 శాతం మంది మహిళలు ఇప్పుడు ఉచిత ప్రజారోగ్య సౌకర్యాలను పొందేందుకు ఉపయోగిస్తున్నారు. గతంలో ఇలా ఉపయోగించలేదు. ఇంటర్వ్యూ చేసిన మహిళల్లో ఎక్కువ మంది ఓల్డ్ సిటీకి చెందిన వారు ఉన్నారు. మరో మాటలో చెప్పాలంటే.. ఈ నమూనాలలో ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఔట్ పేషెంట్ల సంఖ్య 10 నుంచి 15 శాతం మధ్య పెరిగింది. 71 శాతం మంది మహిళలు ఓపీడీ కన్సల్టేషన్ కు, 18 శాతం మంది ప్రసూతి సంరక్షణకు, 11 శాతం మంది ఇతర కారణాల వల్ల ఆసుపత్రులకు వెళ్లినట్లు తేలింది. 70 శాతం మంది ప్రయాణికులు ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు ఉచిత బస్సు సేవలను రెండు మార్గాల్లోనూ ఉపయోగించారు. 30 శాతం మంది ఒక మార్గంలో మాత్రమే ఉపయోగించారు. 33 శాతం మంది మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేందుకు 25 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించారు. జిల్లాల నుంచి వచ్చే ప్రయాణికుల సంఖ్య కూడా పెరిగింది. ఉచిత బస్సు సేవలను ఉపయోగించుకోవడానికి ప్రధాన కారణం.. పబ్లిక్ హెల్త్ ఫెసిలిటీలలో ఉచిత మందులు, ప్రసవ సంరక్షణ, ల్యాబ్ పరీక్షలను పొందడమేనని అందరూ సర్వేలో చెప్పారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన

**- ట్రాఫిక్ సిగ్నల్స్, విత్తనాల అంకురోత్పత్తి, సౌర కుటుంబం, కోడి జీవిత చక్రం, నీటి చక్రం , ఇంద్రియ అవయవాలు , సమాజానికి సేవ చేస్తున్న రైతులు, డాక్టర్స్ గురించి విశ్లేషణ**

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ శిరీష భవాని శంకర్**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాఠశాల చైర్మన్ శిరీష భవాని శంకర్ పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు చేసి చూపించిన ప్రయోగాల్లో ముఖ్యమైనవి . ట్రాఫిక్ సిగ్నల్స్, విత్తనాల అంకురోత్పత్తి, సౌర కుటుంబం, కోడి జీవిత చక్రం, నీటి చక్రం , ఇంద్రియ అవయవాలు , సమాజానికి సేవ చేస్తున్న రైతులు, డాక్టర్స్ గురించి ఎంతో చక్కగా వివరించారు. ఈ ప్రదర్శనని తిలకించిన శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనకి విచ్చేసిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికై పాటుపడాలి: తోలేటి శ్రీకాంత్



విజయవాడ, మేజర్ న్యూస్: గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛాంబర్ కు నూతనంగా నియమితులైన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి షేక్.అసిఫ్ విచ్చేసి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ఆయనను దుస్సలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ విజయం కోసం కృషి చేయాలనీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులను గుర్తిస్తున్న ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం షేక్ అసిఫ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను తప్పకుండా నిర్వహిస్తానని,పార్టీ గెలుకు కృతజ్ఞత నిశ్చయంతో పనిచేస్తానని, వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞుడినై ఉంటానని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 6 ): మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మందిరంలో ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండలానికి సంభందించిన 32 మంది లబ్దిదారులకు, తుక్కుగూడ మునిసిపాలిటీకి చెందిన 28 మందికి సుమారు 60 లక్షల పై చిలుకు నిధుల చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....ఆడబిడ్డ పెళ్ళికి మేన మామ లాగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.గతంలోనే మంజూరు అయిన కోడ్ రావటంతో ఆగిన చెక్కుల పంపిణీని నేడు చేపడుతున్నట్లు వెంటనే ఖాతాల్లో జమ చేసుకోవాలన్నారు. ఏడున్నర ఏళ్లలో మహేశ్వరం మండలం లో 2345 మందికి 20 కోట్ల 65 లక్షల 75 వేల రూపాయలు ఈ పథకం కింద అందించినట్లు తెలిపారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా కుల,మత,ప్రాంత,రాజకీయాలతో సంభంధం లేకుండా నేరుగా లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.16 వేల మందికి మహేశ్వరం నియోజకవర్గములో అందించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు,మానవీయ కోణంలో ఆలోచించి, దూర దృష్టితో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకం కేసీఆర్ గారు శ్రీకారం చుట్టారన్నారు.తద్వారా సమాజంలో భారీగా మార్పులు వచ్చాయన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోగా,యూనివర్సిటీ లు అమ్మాయిలతో నిండాయన్నారు. కాకతీయ, ఉస్మానియా, తెలంగాణ, యూనివర్సిటీ లు 70 నుంచి 80 శాతం వరకు పూర్తిగా అమ్మాయిలతో నిండిపోయాయన్నారు.అదేవిధంగా ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డ ల గౌరవం పెంచేందుకు కృషి చేసామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిపోయాయని,విద్యార్థులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆల్పాహారా పథకం కూడా దేశ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో అమలు చేయాలని ఆలోచిస్తుందని తెలిసిందని,ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.కేసీఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్లు ద్వారా కూడా ప్రభుత్వ ఆస్పత్రులల్లో ప్రసవాలు పెరిగాయని అన్నారు.ప్రజలందరికి నూతన సంవత్సర,రానున్న సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో లక్షతో పాటు తులం బంగారంతో కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు అందుకుంటారని ఆశిస్తున్నట్లు సబితమ్మ తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,తహశీల్దార్ మహమ్మద్ అలీ,ఎంపీటీసీలు పోతార్ల సుదర్శన్ యాదవ్, హనుమ గళ్ళ చంద్రయ్యా,నాయకులు కర్రోళ్ల చంద్రయ్య మునగాపాటి నవీన్ , దోమ శ్రీనివాస్ రెడ్డి,లబ్దిదారులు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

**రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో దిలీప్**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులను ఈ నెల 17 వరకు ఎటువంటి తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని రంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో దిలీప్ కుమార్ అన్నారు. శనివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈనెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యతతో భద్రపరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలను సేకరించాలని సూచించారు. ఫోను రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లు పక్కగా నమోదు చేయాలని, రోజుకు రెండు షిఫ్టులలో పది మంది చొప్పున పగలు రాత్ర పనిచేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఆమనగల్లు ఎంపీడీవో ఫారుఖ్ హుస్సేన్, తాహసిల్దార్ లలిత, ఎంపీ ఓ శ్రీలత మండల ప్రజా పరిషత్ సిబ్బంది ఉన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06) : శ్రీరామ జన్మభూమి అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటా అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని తిరుమలహిల్స్ గంధంగూడలో ఘనంగా నిర్వహించారు.

## కెఎల్ఆర్‌కు శ్రీరాముని అక్షింతలు అందజేసిన శ్రీకాంత్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి వివేకానంద సేవ సమితి అధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి అయోధ్య రామయ్య అక్షింతలు అందజేశారు. శనివారం లక్ష్మారెడ్డి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి అక్షింతలు అందజేసి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదన్ పాల్ రెడ్డి,జగదీష్, దిలీప్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో 18వేల దరఖాస్తులు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ శని వారం వరకు పూర్త యింది. కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీల నుండి 18420 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నేదునూరులో దరఖాస్తుల స్వీకరణలో భాగంగా వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి అఫ్జల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి06):అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం శనివారం దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు.దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, సభ్యులు పద్మ శంకర్ గౌడ్, సహదేవ్, కృష్ణ, అశోక్ ముదిరాజ్, గ్రామ నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, స్వామి, వీరేందర్ తదితరుల ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు.సుమారు నాలుగు నెలలకు సంబంధించి ఆగస్టు 21వ తేదీ నుంచి ఇప్పటివరకు స్వామివారికి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం 1,18,354 రూపాయలుగా వెల్లదయిందన్నరూ.